Hall Ticket Number

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

Q.B.No. 832143

Booklet Code : C

Marks : 100
Time : 120 minutes

2T3

Signature of the Candidate

Signature of the Invigilator

## అభ్యర్థికి సూచనలు

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా పరిశీలించవలెను)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను గురించి, దయచేసి OMR పత్రము మీద ఇవ్వబడిన సూచనలు చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన OMR పత్రము మీద ముద్రించిన కోడ్ మరియు ప్రశ్నపత్రము కోడ్ ఒకటే అయినదో లేదో సరి చూసుకొనవలెను
3. **ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D) (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నయెడల, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రంను పొందగలరు.**
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్ష హాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైననూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు ¼ మార్కులను పొందిన మార్కుల నుండి తగ్గించబడును.**
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబు లేదా అత్యంత ఖచ్చితమైన జవాబుకు అనుగుణంగా OMR పత్రములోని తగిన (1), (2), (3) లేదా (4) సర్కిల్స్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించిన యెడల అట్టి ప్రశ్నలను నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము మార్చుట నిషేధము.
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునప్పుడు OMR పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

**This Booklet consists of 13 Pages for 100 Questions + 2 Pages of Rough Work + 1 Title Page i.e. Total 16 Pages.**

## SPACE FOR ROUGH WORK

**2T3** **Booklet Code** **C**

**Time : 2 Hours** **Marks : 100**

**Instructions :**

i) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు. ప్రతి తప్పు సమాధానానికి ¼ మార్కు తగ్గించబడును.

ii) దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **1, 2, 3** లేక **4** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్న సంఖ్యకు ఎదురుగా గల సంబంధిత వృత్తమును నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో నింపవలెను.

---

1. "పిల్లల సృజనాత్మక వ్యక్తీకరణను పెంపొందించటానికి తగిన అవకాశాలను, సాధనాలను, విద్య అందించాలి" అని మొదట నిర్దేశించినది.
   (1) 'భారంలేని విద్య' - యశ్‌పాల్ కమిటీ
   (2) రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011
   (3) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005
   (4) ఉపాధ్యాయ విద్య, జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2010

2. సృజనాత్మక ఆలోచనలను రేకెత్తించటానికి తరగతిగదిలో తరచుగ నిర్వహించవలసినది
   (1) పిల్లలచేత పాటలు పాడించటం
   (2) కవితా పఠనం
   (3) పద్య పఠనం
   (4) కవితా పఠనం చేసి, ఆ కవితను విశ్లేషించి, ప్రశంసించమనుట

3. విద్యార్థి 'సర్వతోముఖాభివృద్ధికి' తోడ్పడే ప్రణాళిక.
   (1) విషయ ప్రణాళిక (2) విద్యా ప్రణాళిక
   (3) పాఠ్య ప్రణాళిక (4) సమగ్ర ప్రణాళిక

4. ప్రాథమిక దశ విషయ ప్రణాళికలో క్రింది అంశం తప్పకుండా ఉండవలెను.
   (1) వ్యాకరణాంశాలు (2) గేయాలు (3) సాహిత్యం (4) నాటకాలు

5. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక దశలోని విద్యార్థులకు ఎన్ని పదాలు పరిచయం చేయాలని భావించింది?
   (1) 3,000 పదాలు (2) 2,000 పదాలు (3) 1,000 పదాలు (4) 1,500 పదాలు

6. తెలుగులో వాచక శబ్దం మొదట వాడిన గ్రంథం ఏది?
   (1) సింహగిరి వచనములు (2) రాయవాచకం
   (3) రమావాచకం (4) లీలా వాచకం

7. ఒకటవ తరగతి స్థాయిలో పాఠ్యపుస్తకంలో ఉండవలసిన అక్షరాల పాయింట్లు
   (1) 14 పాయింట్లు (2) 18 పాయింట్లు (3) 16 పాయింట్లు (4) 24 పాయింట్లు

8. తెలుగు వాచకం ప్రధానంగా ఈ పఠనానికి ఉద్దేశింపబడినది.
   (1) క్షుణ్ణ పఠనం (2) మౌన పఠనం (3) విస్తార పఠనం (4) ప్రకాశ పఠనం

9. ఒక వక్తను వినేపుడు ఏయే అంశాలను గ్రహించాలి, వేటిని గ్రహించకూడదన్న శక్తిగల శ్రవణభేదం
(1) సూక్ష్మభేద గ్రాహక శ్రవణం (2) విస్తార శ్రవణం
(3) విమర్శనాత్మక శ్రవణం (4) ప్రశంసాత్మక శ్రవణం

10. స్పష్టత, నిర్దుష్టత, నిర్దిష్టత, ధారాళత అను లక్షణాలుండాల్సిన అంశం
(1) శ్రవణం (2) భాషణం (3) సహృదయత (4) అనుసృజన

11. 'పలుకు విస్తృతి, నయన విస్తృతి' అను మాటలు తారసిల్లే సందర్భం
(1) భాషణం (2) లేఖనం (3) పఠనం (4) శ్రవణం

12. కింది ప్రవచనాల్లో సరియైనవి
A) క్షుణ్ణపఠనం ద్వారా విద్యాలక్ష్యాలు నెరవేరుతాయి
B) విస్తారపఠనం ద్వారా విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది
C) మౌనపఠనం ద్వారా సృజనాత్మకత అలవడుతుంది
D) ప్రకాశపఠనం ద్వారా అనుభూతులు వెల్లువెత్తుతాయి
(1) C మరియు D (2) B మరియు D
(3) A మరియు C (4) A మరియు B

13. ప్రాథమిక దశలో లేఖనాభివృద్ధికి చేపట్టదగిన కింది చర్యలలో సరియైనవి.
A) దినచర్య రాయించుట B) సంభాషణలు రాయించుట
C) లేఖ రాయించుట D) అనువాదాలు చేయించుట
(1) A, B మరియు C లు (2) B, C మరియు D లు
(3) C, D మరియు A లు (4) D, B మరియు A లు

14. ఉపాధ్యాయుడు ఒకే విషయాన్ని మూడు పర్యాయాలు చెప్తే దాన్ని విద్యార్థులు తమనోటు పుస్తకాల్లో రాస్తే అది
(1) దృష్టిలేఖనం (2) ఉక్తలేఖనం (3) అనుమతిలేఖనం (4) సృజనలేఖనం

15. విద్యార్థుల విరామకాల సద్వినియోగానికి తోడ్పడు పఠనం - ఆ పఠనం చేయాల్సిన తీరు
(1) అనుగుణపఠనం - మౌనంగా (2) క్షుణ్ణపఠనం - ఆత్మవంతంగా
(3) ప్రకాశపఠనం - ప్రకాశంగా (4) విస్తారపఠనం - మౌనంగా

16. ఓ విషయంలో వేగంగా ఆమూలాగ్రంగా ఓ క్రమపద్ధతిలో కీలకమైన భావనలను గుర్తించుటకు తోడ్పడు నైపుణ్యభేదం
(1) శీఘ్ర పఠనం (2) అంతర పఠనం
(3) అనుగుణ్య పఠనం (4) కరడాలు

17. బోధనాభ్యసన కృత్యాన్ని ఒక నైపుణ్యానికి పరిమితం చేసి తరగతి కాలాన్ని తరగతిలోని విద్యార్థుల సంఖ్యను తగ్గించుట ద్వారా బోధనను సరళమూ, నియంత్రితమూయైన వ్యూహంగా మలిచేది
(1) సూక్ష్మ బోధన (2) స్థూల బోధన (3) శిక్షా బోధన (4) అభ్యాస బోధన

18. సూక్ష్మబోధన విధానంలోని మూడు దశల్లో 'నైపుణ్య సముపార్జన దశ' (Skill Acquisition phase) ఒకటి. ఈ దశక్రమం
(1) ఆర్జిత నైపుణ్యాలు → బోధన → పరిపుష్ఠి → సంశ్లేషణ → నైపుణ్యసాధన
(2) పాఠ్యపథక రచన → బోధన → పరిపుష్టి → పునఃపథక రచన → పునఃబోధన → పునఃపరిపుష్టి → నైపుణ్యసాధన
(3) నైపుణ్యం ఎంపిక → పథకరచన → బోధన → పరిపుష్టి → నైపుణ్యసాధన
(4) నైపుణ్యం ఎంపిక → వివరణ → ప్రదర్శన → పరిశీలన → ఫలితం

19. నిశ్శబ్ద, శాబ్దికేతర సంకేతాలు, నల్లబల్ల వినియోగం, పునర్బలనం, ఉద్దీపన వైవిధ్యం అను బోధన నైపుణ్యాలను సిఫార్సు చేసినవారు
(1) ఎస్.కె. జంగీరా (S.K. Jangira)
(2) అలెన్ రైస్ (Allen Rice)
(3) బి.కె. పస్సి (B.K. Passi)
(4) యస్. కేథరిన్ (S. Katherin)

20. విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం బోధన లక్ష్యాలు రాయడం, పాఠ్యప్రవేశ నిర్వహణ, వివరణ, నల్లబల్ల వినియోగం మొదలైనవి
(1) అభ్యసన నైపుణ్యాలు
(2) అనుబంధ బోధన నైపుణ్యాలు
(3) గౌణబోధన నైపుణ్యాలు
(4) మౌలికబోధన నైపుణ్యాలు

21. తరగతిలో ప్రతిభాయుత బోధనకు, తద్వారా విద్యార్థులను క్రియాశీలం చేయడానికి అవసరమైన భాగస్వామ్య అభ్యసన విధానాలు.
(1) మేధోమథనం-జట్టు చర్యలు
(2) బోధన సామగ్రిరూపకల్పన-చర్చ
(3) ఆధునిక సాంకేతిక వినియోగం-వ్యాఖ్యానము
(4) ప్రశ్నించుట-సమాధానములు రాబట్టుట

22. విద్యార్థులకు మెరుగైన అభ్యసనానుభవాల కల్పనకు అనువైన వైగొటస్కీ, బ్రూనర్ సిద్ధాంతం
(1) పరస్పర ప్రతిచర్యా సిద్ధాంతం
(2) అనున్యూత సిద్ధాంతం
(3) ఆంతరిక చర్యా సిద్ధాంతం
(4) సంభావ్యతా సిద్ధాంతం

23. భాషకు మూలం కొన్ని "ధాతువులే" అని ప్రతిపాదించిన భాషావేత్త
(1) యాస్కాచార్యుడు (2) గార్గి (3) ఎలెన్ గార్డినర్ (4) కాత్యాయనుడు

24. "సైమన్ పాటర్" రచించిన గ్రంథం
(1) ఎకోర్స్ ఇన్ మోడర్న్ లింగ్విస్టిక్
(2) దిసైన్స్ ఆఫ్ లాంగ్వేజ్
(3) లాంగ్వేజ్ ఇన్ ద మోడరన్ వరల్డ్
(4) లింగ్విస్టిక్

25. "అనంతమైన వాక్యాల సముదాయమే భాష" అని పేర్కొనిన భాషావేత్త
(1) స్టర్ట్‌వర్ట్ (2) జాన్.పి. హ్యూగ్స్ (3) ఎమ్మెన్ బాక్ (4) సెఫైర్

26. "మాక్సుముల్లర్" ప్రతిపాదించిన భాషావాదం
(1) పూ-పూ వాదం
(2) డింగ్-డాంగ్ వాదం
(3) ధాతు వాదం
(4) స్వతఃసిద్ధ వాదం

27. ద్వితీయభాషగా తెలుగు నేర్చుకునే విద్యార్థుల వాచికచర్యను అభివృద్ధి చేయడానికి ఉత్తమమైన పద్ధతి ఏది?
(1) ఉపన్యాస పద్ధతి (2) ప్రత్యక్ష పద్ధతి
(3) వాక్య పద్ధతి (4) వివరణ పద్ధతి

28. 1956లో త్రిభాషా సూత్రాన్ని రూపొందించింది ఎవరు?
(1) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (UPSC)
(2) జాతీయ విద్యాసంస్థ (NEC)
(3) జాతీయ విద్యాపరిశోధన శిక్షణసంస్థ (NCERT)
(4) కేంద్రీయ విద్యావిషయక సలహాసంఘం (CABE)

29. పరభాషా మాధ్యమంలో విద్యాబోధన "సోపానాలు లేని సౌధం వంటిది" అని పేర్కొనినది
(1) బంకించంద్ర చటర్జీ (2) శంకరంబాడి సుందరాచార్యులు
(3) ఠాగూర్ (4) వందేమాతరం రామచంద్రరావు

30. 'భాషకు' మూలం ఏది?
(1) పదం (2) వాక్యం (3) ధ్వని (4) అర్థం

31. తేనెటీగల నృత్యాలలో, కోతుల అరుపులలో ఏ లక్షణం ఉందని చెప్పవచ్చు.
(1) ప్రత్యేకత (2) ఉత్పాదన శక్తి
(3) ప్రేరణదూరత (4) వక్తృశ్రోతృ విపరిణామం

32. తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్న ఒక ఉపాధ్యాయుడు "ఇది పలక, ఇది రాముడిపలక, ఇది ఒక .... అని బోధిస్తున్నాడు". ఇందులో ఆ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న పద్ధతి ఏమిటి?
(1) సంభాషణ పద్ధతి (2) అనువాద పద్ధతి
(3) చిత్రాల పద్ధతి (4) సన్నివేశ పద్ధతి

33. "చెక్కపూటు" ఇది ఎవరి భాష?
(1) చేనేత వృత్తి భాష (2) నావికుల భాష
(3) రైల్వే ఉద్యోగస్తుల భాష (4) లంబాడీల భాష

34. "ధోవతి" అనే పదాన్ని ఎక్కువగా ఏ వర్గం వారు ఉపయోగిస్తారు?
(1) శూద్రులు (2) క్షత్రియులు (3) బ్రాహ్మణులు (4) వైశ్యులు

35. విషయప్రణాళికల రూపకల్పనకు, పాఠ్యాంశాల ఎంపికకు ఉపకరించి ఆయా పాఠ్యాంశాల అధ్యయనం ద్వారా విద్యార్థులు కనబరచవలసిన స్థూలమైన ప్రవర్తనామార్పులు
(1) ఉద్దేశాలు (2) సహజాతాలు
(3) ప్రకృతులు (4) వికృతులు

36. బోధన లక్ష్యాలను విశ్లేషించిన ప్రముఖులు
(1) స్కిన్నర్, పావలవ్, బ్లూంఫీల్డ్ (2) బ్లూం, క్రతహాల్, సింప్సన్
(3) సప్పైర్, దావ, బ్లూం (4) క్రతహాల్, సింప్సన్, యశ్‌పాల్

37. బోధన లక్ష్యాలను ప్రవర్తనల రూపంలో వాచ్యంచేసి బోధన కృత్యానికి ప్రాతిపదికలుగా, అభ్యసనానికి సాక్షులుగా ఉండేవి
(1) అక్షరచిత్రాలు (2) కల్పనలు (3) ఆలోచనలు (4) స్పష్టీకరణాలు

38. ఒక నిర్ణీత పాఠం, నిర్ణీత తరగతి, నిర్ణీతస్థాయి పూర్తిచేసిన విద్యార్థి సాధించాల్సిన గమ్యాలను వివరించేవి మరియు ఉపాధ్యాయుడు బోధించాల్సిన అంశాలను నిర్దేశించేవి
(1) కౌశలాలు (2) బోధన నైపుణ్యాలు
(3) అభ్యసన సామర్థ్యాలు (4) విషయ సూత్రాలు

39. విద్యార్థి సామర్థ్యాన్ని సాధించాడని నిరూపించుటకు మరియు తన ప్రావీణ్యతను ప్రదర్శించగల తీరును వివరించే సాధన ప్రమాణాలే
(1) రూబ్రిక్స్ - (Rubrics) (2) గ్యాడ్జెట్స్ - (Gadgets)
(3) డ్రైవ్స్ - (Drives) (4) మైమ్ - (Mime)

40. జ్ఞానరంగంలోని అంశాల అనుక్రమాల్లో సరైనది
(1) జ్ఞానం → అవబోధం → వినియోగం → విశ్లేషణ ...........
(2) జ్ఞానం → వినియోగం → మూల్యాంకనం → విశ్లేషణ ...........
(3) జ్ఞానం → అవబోధం → ఆలోచన → సంశ్లేషణ ...........
(4) జ్ఞానం → మూల్యాంకనం → కౌశలం → కౌతుకం ...........

41. ఉదహరించుట, వర్గీకరించుట, పోల్చుట, అన్వయించుట, అనుమతి మున్నగునవి భాగమైన బోధన లక్ష్యం
(1) అవగాహన (2) వినియోగము
(3) అభిరుచి (4) అనుభూతి

42. ‘అనుకరణ → అనువర్తన → నియంత్రణ → సమన్వయం → సహజీకరణం’ అను లక్ష్యాల క్రమం భాగమైన రంగం
(1) సృజనాత్మకరంగం (2) భావావేశరంగం
(3) మానసిక చలనాత్మకరంగం (4) కల్పనారంగం

43. పిల్లల భాషావికాస ప్రక్రియకు దోహదం చేసే ముఖ్యమైన అంశం.
(1) నిశ్శబ్ద వాతావరణం (2) పెద్దలు పిల్లల్ని ఉద్దేశించి చేసే భాషణం
(3) పిల్లలు పిల్లల్ని ఉద్దేశించి చేసే భాషణం (4) పెద్దలు పెద్దలతో చేసే భాషణం

44. శిశువులో భాషావగాహనకు, భాషోత్పాదనకు మధ్యగల సుమారు వ్యవధి.
(1) ఒక నెల (2) ఒక సంవత్సరం
(3) ఎనిమిది నెలలు (4) అయిదు నెలలు

45. పాఠశాలలో ప్రవేశించేనాటికి పిల్లలకు సుమారుగా ఎన్ని పదాల పరిజ్ఞానం ఉంటుంది?
(1) 5000 పదాలు (2) 1000 పదాలు
(3) 2000 పదాలు (4) 500 పదాలు

46. ఎవరూ పనిగట్టుకుని నేర్పించకపోయినా నాలుగు సంవత్సరాలు వచ్చేసరికి భాషలోని మౌలిక వాక్య నిర్మాణం శిశువు మాటల్లో ప్రతిబింబించటానికి కారణం.

(1) శిశువు అంతర్గత శక్తులు (2) శిశువు యొక్క అనుకరణ శక్తి

(3) జ్ఞానేంద్రియ అనుభవ ఫలితం (4) సామాజిక పరస్పర చర్యలు

47. కింది మొదటివరుసలోని అంశాలకు రెండో వరుసలో సంబంధమున్న అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | | రెండో వరుస |
|---|---|---|
| అ. చామ్స్కీ | య. | పిల్లల్లో భావనలు ఏర్పడిన తరువాత వాటిని వ్యక్తీకరించడానికి భాషను నేర్చుకుంటారు. |
| ఆ. జెరూమ్ బ్రూనర్ | ర. | పిల్లలు అనుకరణ ద్వారా భాషను నేర్చుకుంటారు. |
| ఇ. జీన్ పియాజె | ల. | పిల్లలు ఆంతరికమైన భాషా సంబంధశక్తిని కలిగి ఉంటారు. |
| ఈ. స్కిన్నర్ | వ. | పిల్లలు పెద్దలతో మాట్లాడే క్రమంలో భాష యొక్క నిర్మాణరీతులను గుర్తిస్తారు, వినియోగిస్తారు. |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలో సరిపోయేవి

(1) ర య వ ల

(2) ల వ య ర

(3) వ ల ర య

(4) వ య ర ల

48. సామాజిక ప్రతిచర్యలు పిల్లల సంజ్ఞానాత్మక వికాసాన్ని, వారి భాషా వికాసాన్ని ప్రభావితం చేస్తాయని ప్రతిపాదించిన మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త.

(1) జీన్ పియాజె (2) చామ్స్కీ (3) జెరూమ్ బ్రూనర్ (4) జాన్ డ్యూయీ

49. వైవిధ్యభరితమైన తార్కిక ఆలోచన దేనికి దారితీస్తుంది?

(1) భావనకు (2) సృజనాత్మకతకు (3) అవగాహనకు (4) తీర్పుకు

50. "మనిషి ఆలోచనలకు వాహకం భాష. మన ఆలోచన ఎంత ఎత్తుకు పెరిగితే మన భాష కూడా అంత ఎత్తుకు పెరుగుతుంది. అలాగే భాషతోపాటు, ఆలోచనా పెరుగుతుంది" అన్న భాషావేత్త.

(1) గంటిజోగి సోమయాజి (2) భద్రిరాజు కృష్ణమూర్తి

(3) చేకూరి రామారావు (4) పోరంకి దక్షిణామూర్తి

51. ఎలక్ట్రానిక్ బోర్డులు అంటే ప్రతిస్పందించే తెల్ల బోర్డులను అనుసంధానించేది ఒక

(1) చరవాణికి (2) పెన్‌డ్రైవ్‌కు (3) కంప్యూటర్‌కు (4) చిత్రాలకు

52. విద్యార్థులతో సలహాదారు స్వయంగా మాట్లాడటానికి వీలుగా ఒక ఫోన్, అక్కడి నుండే నేర్చుకొనేవారిని గమనించడానికి వీలుగా కావల్సిన పరికరాలుండే ప్రయోగశాల.

(1) ఖగోళ ప్రయోగశాల (2) సాహిత్య ప్రయోగశాల

(3) భాషా ప్రయోగశాల (4) ప్రపంచమనే ప్రయోగశాల

53. పాఠశాల పత్రికా రచన ఉద్దేశం ఏమిటి?
   (1) అనుకరణశక్తిని పెంచుట (2) నైపుణ్యం కలిగించుట
   (3) పిల్లలలో రచనాశక్తిని అభివృద్ధి చేయుట (4) సాహిత్యాభిరుచిని కలిగించుట

54. ఇతర ప్రాంతాల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియాలంటే ఏ కార్యక్రమాలు చేపట్టాలి?
   (1) వక్తృత్వ పోటీలు (2) వ్యాసరచన పోటీలు
   (3) భాషా విహార యాత్రలు (4) సారస్వత సంఘాలు

55. బోధనాభ్యసన ప్రక్రియలో అంతర్భాగమైనది
   (1) మూల్యాంకనం (2) కంప్యూటర్
   (3) కథాచిత్రమాలిక (4) అనుభావనము

56. విద్యార్థుల సృజనాత్మక శక్తిని, అభిరుచులను, ఆసక్తులను బహిర్గతం చేయడానికి తోడ్పడేవి
   (1) పరీక్షలు (2) ఇంటిపని (3) నికష (4) నిర్దేశ్యాలు

57. ఒక వస్తువు భౌతిక బాహ్యరూపాన్ని వివిధ కొలమానాలతో కొలవడమే
   (1) కృత్యం (2) సాక్ష్యం
   (3) మాపనం (4) క్రీడ

58. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వానికి సంబంధించిన ప్రజ్ఞ, అభిరుచులు, వైఖరులు, సామర్థ్యాలు మున్నగువాటిని తరచుగ మాపనంచేసి, వారి వెనుకబాటుతనాన్ని గుర్తించి అభివృద్ధికి సూచనలీయుటకు తోడ్పడేది
   (1) సంకలన మూల్యాంకనం (2) నిర్మాణాత్మక మూల్యాంకనం
   (3) నిరంతర సమగ్ర మూల్యాంకనం (4) మాపనము

59. ఒక పాఠ్యాంశంలో విద్యార్థుల వెనుకబాటుతనాన్ని గుర్తించి, వారి అభివృద్ధికి సహకరించడానికి ఉపయోగపడు మూల్యాంకనం
   (1) అంతర మూల్యాకనం (2) బాహిర మూల్యాంకనం
   (3) నిరంతర మూల్యాంకనం (4) లోపనిర్ధారణ మూల్యాంకనం

60. నిర్మాణాత్మక మూల్యాంకనమునకే మరో వ్యవహారం
   (1) మౌఖిక మూల్యాకనం (2) రూపణ మూల్యాంకనం
   (3) కృత్య మూల్యాంకనం (4) లిఖిత మూల్యాంకనం

61. నేటి విద్యార్థి భవిష్యత్తులో ఏయే విషయాలను విజయవంతంగా అధ్యయనం చేయగలడో నిర్ధారించు కోవడానికి ఉపకరించేది.
   (1) వైఖరీ మూల్యాంకనం (2) అనియత మూల్యాంకనం
   (3) నియత మూల్యాంకనం (4) ప్రాగుక్తిక మూల్యాంకనం

62. నిర్మాణాత్మక మూల్యాంకనా సాధనాలలో సరియైనవి.
    A) లఘుపరీక్ష
    B) పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు
    C) రాత అంశాలు
    D) వక్తృత్వం - కవిత్వ రచన
    (1) C, D మరియు B లు
    (2) D, B మరియు A లు
    (3) A, B మరియు C లు
    (4) B, C మరియు D లు

63. విద్యార్థి తనకెదురైన సన్నివేశాన్ని గూర్చి రాయడానికి ఉద్దేశించిన రికార్డు
    (1) సంఘటన రచన
    (2) దినచర్య రచన
    (3) నివేదిక రచన
    (4) నోట్సు రాయుట

64. పోర్ట్‌ఫోలియో అనేది
    (1) విద్యార్థులు పొందిన మార్కుల రికార్డు
    (2) విద్యార్థులు చేసిన కృత్యాలు, ప్రదర్శనలు, పనితీరు వివరాల దస్త్రం
    (3) విద్యార్థుల క్రమాభివృద్ధి పత్రావళి
    (4) విద్యార్థుల సమాజోపయుక్త కృత్యాల వివరణ పుస్తకం

65. కింది ప్రవచనాల్లో సరియైనవి
    A) నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే పలు పరీక్షల నిర్వహణ
    B) నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే సంవత్సరాంత పరీక్ష
    C) నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే పిల్లల జ్ఞాన నిర్మాణ సామర్థ్యంతోబాటు వ్యక్తిత్వ వికాసాన్ని పరిశీలించేది
    D) నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల ఉపలబ్ధిని పరీక్షించుట
    (1) D మరియు A
    (2) B మరియు C
    (3) A మరియు B
    (4) C మరియు D

66. కింది వానిలో ఉత్తమ నికష లక్షణాలు
    A) ఆచరణీయత
    B) విశ్వసనీయత
    C) ప్రామాణికత
    D) ఏకరూపత
    (1) A, B మరియు C లు
    (2) B, C మరియు D లు
    (3) C, D మరియు A లు
    (4) D, A మరియు B లు

67. సాధారణస్థాయికి మించిన ప్రజ్ఞ కలిగి ఉన్న విద్యార్థికి, ఎటువంటి దృష్టి, వినికిడి వైకల్యాలు లేకపోయినా, విని అర్థంచేసుకోవటంలోకాని, మాట్లాడటంలోకాని, చదవటం, రాయటంలోకాని తప్పులు దొరలటానికి కారణం
    (1) అవధానలోప వైకల్యం (ADD)
    (2) అభ్యసన వైకల్యం (LD)
    (3) మానసిక వైకల్యం (MR)
    (4) బహుళ వైకల్యం (MD)

68. క్రింది వాటిలో 'అభ్యసన వైకల్యం' ఉన్న పిల్లలకు సంబంధించనిది ఏది?
    (1) విద్యార్థి ప్రజ్ఞకు-సాధనకు మధ్య సహసంబంధం ఉండదు
    (2) చదువుతున్నప్పుడు కొన్ని పదాలను వదలి చదవడం, కొన్ని పదాలను కలిపి చదవడం, వాక్యాల వరుస తప్పించి చదవడం వంటివి చేస్తారు
    (3) ఉపాధ్యాయుడు నల్లబల్లపైన రాసిన అంశాలను తమనోటుపుస్తకంలో తప్పుగ రాసుకుంటారు
    (4) తరగతిలో తమ నిర్ణీత స్థానాలలో కుదురుగా కూర్చోకుండా తరగతంతా కలియ తిరుగుతారు

69. కింది మొదటివరుసలోని అంశాలతో సంబంధం గల రెండో వరుసలోని అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | | రెండో వరుస | |
|---|---|---|---|
| అ. | చూసిరాసేటప్పుడు తప్పులు రాయటం, చేతిరాత సరిగా లేకపోవటం | య. | డిస్‌ఫేసియా |
| ఆ. | పదాన్ని తప్పుగా గుర్తించి పఠించటం, పఠనావగాహన లోపం | ర. | డిస్‌గ్రాఫియా |
| ఇ. | విని అవగాహన చేసుకోలేకపోవడం, భావాలను సరిగా వ్యక్తీకరించలేకపోవటం | ల. | డిస్ కాలిక్యులా |
| ఈ. | సంఖ్యలను గుర్తించడంలో, కూడికల్లో, తీసివేతల్లో తప్పులు దొరలటం | వ. | డిస్ లెక్సియా |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా సరిపోయే రెండో వరుసలోవి

(1) ర వ య ల
(2) ర య వ ల
(3) ల య ర వ
(4) వ ల ర య

70. అభ్యసన వైకల్యాలు గల విద్యార్థుల బోధనలో ఉపయోగించదగిన ఉపగమాలను గుర్తించండి.

(1) ప్రక్రియ శిక్షణ, బహుళ జ్ఞానేంద్రియ ఉపగమము, సంజ్ఞానాత్మక శిక్షణ, సంజ్ఞానాత్మక నమూనా
(2) ప్రక్రియ శిక్షణ, సంజ్ఞానాత్మక శిక్షణ, బహుళ జ్ఞానేంద్రియ ఉపగమము, మరికొన్ని ప్రత్యేక ఉపగమాలు, కృత్యాలు
(3) బహుళ జ్ఞానేంద్రియ శిక్షణ, ప్రక్రియ శిక్షణ, స్వీయ శిక్షణ, సంజ్ఞానాత్మక శిక్షణ
(4) సంజ్ఞానాత్మక శిక్షణ, ప్రక్రియ శిక్షణ, సంజ్ఞానాత్మక నమూనా, మరికొన్ని ప్రత్యేక ఉపగమాలు

71. సాధారణ భాషణంలో భాగంగా పిల్లవాడిని ప్రశ్నించినప్పుడు, జవాబు చెప్పటానికి మాటలకు తడుముకోవడమో లేక సంబంధం లేకుండా మాట్లాడటమో చేసినట్లైతే ఆ పిల్లవానికి ఏ వైకల్యం ఉందని అనుమానించాలి?

(1) అవధాన లోపం
(2) అవగాహన లోపం
(3) భాషాపర లోపం
(4) ప్రజ్ఞ లోపం

72. ఉపాధ్యాయుడు ఒక పదాన్ని నల్లబల్లపై రాసి, విద్యార్థిచేత గమనింపచేసి, ఆ పదాన్ని తాను పలికి, విద్యార్థితో పలికింపచేసి, ఆ తరువాత ఆ పదాన్ని విద్యార్థి అనుసరిస్తూ రాసేటట్లు చేస్తే ప్రత్యక్ష గ్రాహ్యతలు ఏ వరుసలో ఏర్పడతాయి?

(1) దృష్టి, వినికిడి, గతి సంవేదక సంబంధిత ప్రత్యక్ష గ్రాహ్యతలు
(2) దృష్టి, వినికిడి, గతి సంవేదక, స్పర్శ, సంబంధిత ప్రత్యక్ష గ్రాహ్యతలు
(3) దృష్టి, వినికిడి, సంబంధిత ప్రత్యక్ష గ్రాహ్యతలు
(4) వినికిడి, దృష్టి, గతి సంవేదక సంబంధిత ప్రత్యక్ష గ్రాహ్యతలు

73. రాయటంలో సమస్యలున్న విద్యార్థులకు నిర్వహించదగిన కృత్యాలు ఏవి? (దిగువున ఇచ్చిన వాటిలో సరైన సమాధానాలు గల జంటను గుర్తించండి)

అ. ఇసుకతో ఆటలు, ఇసుకలో రాయటం

ఆ. చర్యలకు సంబంధించిన కార్డులను చూసి, చెప్పటం

ఇ. కథలు చదవటం, చెప్పటం

ఈ. చిత్రాలు గీయటం

(1) అ, ఆ (2) అ, ఇ

(3) ఆ, ఈ (4) అ, ఈ

74. దీర్ఘాచ్చులు, హ్రస్వాచ్చుల మధ్య భేదాలను, ద/ధ, ల/ళ, శ/స, న/ణల మధ్య గల తేడాలను గుర్తించలేని విద్యార్థివర్తినీ దోషాలను ఎలా నివారించాలి?

(1) విద్యార్థి యొక్క చేతికదలికలను, కూర్చునే భంగిమను సరిచేయాలి

(2) రాతపుస్తకాన్ని సరైన దిశలో ఉంచి రాయించాలి

(3) ఆయా అక్షరాలున్న పదాలను పదేపదే చూపించటం, పలికించటం, రాయించటం, రంగులు దిద్దించటం వంటి కృత్యాలు నిర్వహించాలి

(4) విద్యార్థి యొక్క దృశ్యస్మృతిని పెంపొందించటానికి ప్రయత్నించాలి

75. భారతదేశం వంటి బహుభాషా దేశంలో ఏఏ భాషలు నేర్చుకోవాలి, ఏది జాతీయభాషగా ఉండాలన్న అంశాల ఆధారంగా రూపొందిన సూత్రం

(1) సమస్యా సూత్రం (2) సంబంధ సూత్రం

(3) త్రిభాషా సూత్రం (4) అధికారభాషా సూత్రం

76. 1937లో దేశంలోని చాలా రాష్ట్రాలలో తృతీయభాషగా ఏ భాషను ప్రవేశపెట్టారు?

(1) మాతృభాష / ప్రాంతీయభాష (2) హిందీ

(3) ఇంగ్లీషు (4) ఒక భారతీయ భాష

77. 2005 లో కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిన విద్యావిషయకచట్రం

(1) జాతీయ విద్యా ప్రణాళికాచట్రం (2) భారంలేని విద్యాచట్రం

(3) కనీస అభ్యసనస్థాయిలచట్రం (4) సంస్కృతీ నాగరికతాచట్రం

78. పిల్లలలో భాషాభివృద్ధిని పెంపొందించుటకు రాష్ట్రపాఠశాల విద్యాశాఖ అమలుపరచిన కార్యక్రమం

(1) D.P.E.P (2) M.L.L (3) S.S.A (4) CLIP

79. 'స్వీయ అభ్యసనాన్ని ప్రోత్సహించే అభ్యాసాలకు ప్రాధాన్యత' కల్పించాలని చెప్పింది.

(1) జాతీయ ప్రణాళికా చట్రం (2) విద్యాహక్కు చట్రం

(3) రాష్ట్ర విద్యాప్రణాళికా చట్రం (4) ఉపాధ్యాయ విద్యాప్రణాళిక చట్రం

80. రిషివాలీలోని రివర్‌సంస్థ తయారుచేసిన కిట్‌ను (పెట్టెలోనిబడి) కర్ణాటక రాష్ట్రంలో ఏ పేరుతో అమలు చేసారు?

(1) ఆనందలహరి (2) నలికిలి (3) గౌతమి (4) గోదావరి

81. ఒకటి, రెండో తరగతులకు బోధన కోసం 278 కార్డులు సిద్ధంచేసి వాటిసాయంతో నిర్వహించిన బోధన కార్యక్రమం
(1) స్నేహమాధురి (2) స్నేహబాల (3) చెలిమి (4) బాలచెలిమి

82. విద్యార్థులు తమ అవసరాలను, సమస్యలను, సందేహాలను స్వేచ్ఛగా వ్యక్తపరచుటకు పాఠశాలలో ఏర్పాటు చేసిన వినూత్నకార్యక్రమం ఏమిటి?
(1) తరగతి గ్రంథాలయం (2) పాఠశాల తపాలపెట్టె
(3) పిల్లల డైరీ (4) కుడ్య పత్రిక

83. క్రింది వాటిల్లో విద్యార్థికేంద్రక ఉపగమాలకు సంబంధించని అంశము ఏది?
(1) విద్యార్థి ఉపలబ్ధి నిరంతర మూల్యాంకానికి గురవుతుంది
(2) విద్యార్థి క్రియాశీల అభ్యాసకుడిగానూ, ఉపాధ్యాయుడు మార్గదర్శకుడిగానూ ఉంటారు
(3) విద్యార్థి నిర్వహించిన ప్రాజెక్టులు, పోర్టుఫోలియోలు, తరగతి కార్యక్రమాలలో అతని భాగస్వామ్యాలను మూల్యాంకనం పరిగణనలోనికి తీసుకుంటారు
(4) బోధన, మూల్యాంకనాలు, భిన్న అంశాలుగా నిర్వహించబడుతాయి

84. కింది మొదటివరుసలోని అంశాలతో రెండో వరుసలోని సంబంధ అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | రెండో వరుస |
|---|---|
| అ. డాల్టన్ పద్ధతి | య. క్రియలు, అన్వేషణలు, ప్రయోగాల ద్వారా అభ్యసనం |
| ఆ. కృత్యాధార పద్ధతి | ర. సహజ పరిస్థితులలో నిజమైన సమస్య అధ్యయనం ద్వారా అభ్యసనం |
| ఇ. క్రీడా పద్ధతి | ల. విద్యార్థులు తమశక్తులు, ఆసక్తులు, అభిరుచుల మేరకు సాగించే అభ్యసనం |
| ఈ. ప్రాజెక్టు పద్ధతి | వ. స్వేచ్ఛాపూరిత వాతావరణంలో విద్యార్థుల సహజాతాలను వినియోగించుకోవటం ద్వారా అభ్యసనం |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలోని సరిపోయేవి
(1) ర వ ల య
(2) ర య ల వ
(3) ల య వ ర
(4) వ ర య ల

85. క్రింది వాటిలో జ్ఞాన నిర్మాణాత్మక వాదానికి సంబంధించని భావనలు ఏవి? (దిగువున ఇచ్చిన వాటిలో సరైన సమాధానాలు గల జంటను గుర్తించండి)
అ. జ్ఞానం, విద్యార్థి తనకు తానుగా నిర్మించుకొనేది
ఆ. జ్ఞానం వ్యక్తి మనసులో నిక్షిప్తమై ఉంటుంది. విద్య దానిని వెలికి తెస్తుంది
ఇ. జ్ఞానం ఆలోచనకు, విశ్లేషణకు సంబంధించినది. పోగుచేసుకునేది, కంఠతాపట్టేది కాదు
ఈ. జ్ఞానం గురుముఖతః విద్యార్థికి అందుతుంది
(1) అ, ఇ (2) ఆ, ఈ (3) అ, ఈ (4) ఆ, ఇ

86. విద్యార్థుల్లో ఆశించే అభ్యసన ఫలితాల సాధన కొరకు, ఒక క్రమంలో వినియోగించే కృత్యాలను, విధానాలను కలిపి ఏమని అనవచ్చును?
(1) బోధన / శిక్షణ (2) బోధన పద్ధతి (3) బోధన నైపుణ్యం (4) బోధన క్రమం

87. దిగువ ఇవ్వబడిన నిశ్చయవాక్యం (ని), హేతువాక్యం (హే) యొక్క తప్పొప్పులను గుర్తించండి.
నిశ్చయవాక్యం (ని) : విద్యార్థులు నిర్వహించే అధ్యయనాలు, పాత్ర పోషణలు, సమాచార సేకరణలు, వారిని క్రియాశీల అభ్యాసకులుగా మలుస్తాయి.
హేతువాక్యం (హే) : దానికి కారణం, అవి ఉపాధ్యాయ కేంద్రకంగా సాగే బోధన ఉపగమాలకు సంబంధించినవి కావడమే.
(1) (ని), (హే) రెండూ సరైనవి కావు (2) (ని), (హే) రెండూ సరైనవే
(3) (ని) సరైనది, (హే) సరైనది కాదు (4) (హే) సరైనది, (ని) సరైనది కాదు

88. ఆధునిక కాలంలో, భాషాభ్యసన ప్రారంభంలో ఉన్న పిల్లలకు భాషను నేర్పించడానికి ఉపయోగించే పద్ధతులలో ఉత్తమమైనది ఏది?
(1) అక్షర పద్ధతి (2) పద పద్ధతి (3) వాక్య పద్ధతి (4) పూర్ణ పద్ధతి

89. మనదేశంలో కృత్యాధార అభ్యసనానికి ఆద్యుడు ఎవరు?
(1) మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ (2) డేవిడ్ హార్స్‌బర్గ్
(3) జిడ్డు కృష్ణమూర్తి (4) రవీంద్రనాథ్ ఠాగూర్

90. గద్యబోధనలో వినియోగించదగిన బోధన పద్ధతులు క్రింది వాటిలో ఏ వరుసలో ఉన్నాయి?
(1) పూర్ణ పద్ధతి, ప్రశంసా పద్ధతి, ఖండ పద్ధతి, పఠన పద్ధతి
(2) అనుసంధాన పద్ధతి, నిగమోపపత్తి పద్ధతి, అనుమానోపపత్తి పద్ధతి, ప్రయోగ పద్ధతి
(3) ప్రశ్నోత్తర పద్ధతి, వివరణ పద్ధతి, కథాకథన పద్ధతి, నాటకీకరణ పద్ధతి
(4) అనుకరణ పద్ధతి, ప్రయత్న పద్ధతి, అభివర్ణన పద్ధతి, ప్రకల్పనా పద్ధతి

91. విద్యార్థులు పరస్పర సహకారంతో అభ్యసించటానికి అనువైన చక్కటి పద్ధతి ఏది?
(1) KWC / KWL విధానం (2) జిగ్‌సా పద్ధతి
(3) మేధోమథనం (4) సెమినార్

92. దిగువనివ్వబడిన నిశ్చయవాక్యం (ని), హేతువాక్యం (హే)ల యొక్క తప్పొప్పులను గుర్తించండి. (దిగువనిచ్చిన సమాధానాలలో సరైన దానిని గుర్తించండి)
నిశ్చయవాక్యం (ని) : పద్యబోధనలో 'పూర్ణపద్ధతి'ని ఎక్కువగా వినియోగిస్తారు.
హేతువాక్యం (హే) : ఎందుకంటే పూర్ణపద్ధతిలో అన్ని బోధన పద్ధతులు ఇమిడి ఉంటాయి.
(1) (ని) సరైనది, (హే) సరైనదికాదు (2) (ని), (హే) రెండూ సరైనవి కావు
(3) (ని), (హే) రెండూ సరైనవి (4) (ని) సరైనది కాదు, (హే) సరైనది

93. క్రింద పేర్కొన్న వాటిలో వ్యాసరచన బోధన ఉద్దేశం కానిది ఏది?
(1) విషయజ్ఞానాన్ని పెంపొందించటం
(2) భావానుక్రమ పద్ధతిని పాటించగలగడం
(3) నైతిక విలువల్ని పెంపొందించడం
(4) సొంతశైలిలో స్వతంత్రంగా రాసే శక్తిని పెంపొందించడం

94. మొదటివరుసలోని అంశాలకు సరిపోయే రెండో వరుసలోని అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | | రెండో వరుస |
|---|---|---|
| అ. నాటకీకరణం | య. | విద్యార్థుల్లో భాషణ సామర్థ్యం, విషయ గ్రహణం, విషయ సంబంధ స్మృతి, విలువలు పెంపొందుతాయి |
| ఆ. మేధోమథనం | ర. | పిల్లల్లో సృజనాత్మక శక్తి, హావభావ ప్రకటన, భాషణ మర్యాదలు అలవడుతాయి |
| ఇ. జట్టు కృత్యాలు | ల. | పిల్లలందరిచేత ఆలోచింపచేయటానికి వారు తమ ఆలోచనలు వ్యక్తీకరించేట్లు చేయడానికి ఉపకరిస్తుంది |
| ఈ. కథాకథనం | వ. | విద్యార్థుల్లో, కలిసి పనిచేయడాన్ని, కలిసి నేర్చుకోవడాన్ని పెంపొందిస్తుంది |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలో సరిపోయేవి

(1) వ య ర ల
(2) ర య ల వ
(3) ల ర య వ
(4) ర ల వ య

95. బోధనకు సంబంధించిన చిత్రపటములను ఉపాధ్యాయుడు దీనిపై ఉంచవలెను.

(1) బులెటిన్ బోర్డు (2) నల్లబల్ల (3) ఫ్లానెల్ బోర్డ్ (4) వార్తా బల్ల

96. విద్యా సాంకేతిక శాస్త్రం భాషాబోధనకు అందించిన వరం.

(1) భాషా పండిత శిక్షణ (2) భాషా ప్రయోగశాల
(3) సూక్ష్మాంక భాషాబోధన (4) భాషా క్రీడలు

97. రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ (SIET) ఈ స్థాయి పాఠ్యాంశాల్ని ఎన్నుకొని, నిపుణులతో పాఠాలు రాయించి, దూరదర్శన్ ద్వారా ప్రసారం చేస్తుంది. అది ఏ స్థాయి?

(1) కళాశాల స్థాయి (2) స్నాతకోత్తర స్థాయి
(3) సాంకేతిక విద్యా సంస్థల స్థాయి (4) పాఠశాల స్థాయి

98. D.P.E.P. వారు పాఠశాల విద్యా ప్రసారాలను, ఏ ఛానల్ ద్వారా ప్రసారం చేసేవారు?

(1) L.U. బ్యాండ్ (2) K.U. బ్యాండ్ (3) S.U. బ్యాండ్ (4) F.M. రేడియో

99. విద్యార్థికి వ్యక్తిగతంగా అభ్యసన సామాగ్రిని అందచేసే ఉపకరణం ఏది?

(1) టెలివిజన్ (2) కంప్యూటర్ (3) రేడియో (4) ఎఫ్.ఎం. రేడియో

100. అక్షర పద్ధతి, పద పద్ధతి, వాక్య పద్ధతి, కథా పద్ధతుల ద్వారా పఠనం నేర్పడానికి అనువైన బోధనోపకరణం ఏమిటి?

(1) వాక్య పత్రాలు (2) మెరుపు అట్టలు (3) టెలివిజన్ (4) కార్టూన్‌లు

## SPACE FOR ROUGH WORK